GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు



బుధవారం 08-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




సర్వే నంబర్ 27/1 చుట్టూ నెలకొన్న భూ వ్యవహారం రోజుకో కొత్త ప్రశ్నను తెరపైకి తెస్తోంది. ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్న స్థలానికి ప్రైవేట్ హక్కులు ఎలా వచ్చాయి..? ఆ హక్కులకు ఆధారంగా చూపుతున్న సేల్ డీడ్లు, అగ్రిమెంట్లు, కోర్టు ఉత్తర్వులు నిజమైనవేనా..? లేకపోతే పాత పత్రాల ముసుగులో కొత్త కథ నడిపించారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఈ వ్యవహారంలో పలు పత్రాలు వెలుగులోకి రావడంతో.. వాటి నిజానిజాలను సంబంధిత శాఖలు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది.


క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో:

## ఖాజాగూడలో ప్రభుత్వ భూమికి

# నకిలి పత్రాల ముసుగు..?

- నకిలీ కోర్టు ఆర్డర్లా..? నకిలీ సేల్ డీడ్లా..?
- రిజిస్ట్రేషన్‌కు దారి తీసిన పత్రాల వెనుక అసలు కథేంటి..?
- ప్రభుత్వ భూమి.. నకిలీ పత్రాల ఆరోపణలు.. కోట్ల విలువైన భూమి చుట్టూ మిస్టరీ!
- తదుపరి కథనంలో మరిన్ని ఆధారాలతో మీ ముందుకు...
- నిఘా వ్యవస్థ నిద్రిస్తే... క్రైమ్ మిర్రర్ కాపుకస్తుంది..

2లో



KHAJAGUDA SITE
OPP DELHI PUBLIC SCHOOL
SERILINGAMPALLY, RANGA REDDY DISTRICT, T.S.
H.No. 3-72/2, 3-72/3, 3-72/5 & 3-72/6
Total Extent of 1562 Sq Yards

Flow of Title of the Plot No. 2: Extent 400 Sq Yards, H.No. 3-72/2.

Whereas originally one SHRI POCHAIAHS/o. BALAIAH, was absolute owner and possessor of the PLOT NO. 1, AN EXTENT OF 242 SQ YARDS, IN SY NO. 27/1, situated at Khajaguda Village, Serilingampally Mandal, Ranga Reddy District. Having being acquired the same by virtue of Patta Certificate, vide LR No. 2/1336/1982, Dt: 05-03-1982, issued by R.D.O Chevella


Whereas originally one M. MYSAIAHS/o. AUGAIAH, was absolute owner and possessor of the PLOT NO. 4, AN EXTENT OF 242 SQ YARDS, IN SY NO. 27/1,situated at Khajaguda Village, Serilingampally Mandal, Ranga Reddy District. Having being acquired the same by virtue of Patta Certificate, vide LR No. 2/1336/1982, Dt: 05-03-1982, issued by R.D.O

Whereas D. ASHOKS/o. Late D. MYSAIAH, has purchased the PLOT NOS. 1 & 4, AN EXTENT OF 242 SQ YARDS OF EACH (TOTAL: 484 SQ YARDS) from their lawful owners and their legal heirs through unregistered agreement of sale, Dated: 12th November 2008 and D. Ashok being the owner of PLOT NO. 1, 2 & 4 TO AN EXTENT OF 726 SQ YARDShave in turn alienated, convey and transferred 400 Sq Yards, H.No. 3-72/2, Situated at Khajaguda Village, Serilingampally

## పుసుకుపల్లి ఇసుక క్వారీపై పెరుగుతున్న అనుమానాలు..!

- అదనపు వసూళ్ల ఆరోపణలు.. అసలు పర్యవేక్షణ ఎవరిది?
- లోడింగ్ నుంచి రవాణా వరకు నిబంధనలు అమలవుతున్నాయా?
- క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నిజానిజాలు తేల్చాలని డిమాండ్

2లో






# పటాన్‌చెరులో రచ్చ.. రచ్చ!

- ముందే ఊహించిన క్రైమ్ మిర్రర్
- కాంగ్రెస్--బీఆర్ఎస్ పోటాపోటీ.. విద్యార్థుల మెరుపు ధర్నా
- 65వ జాతీయ రహదారిపై హైటెన్షన్.. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- మహిళా ఎమ్మెల్యేలపై దాడికి నిరసనగా గులాబీ దండు భారీ ర్యాలీ
- స్పీకర్‌పై వ్యాఖ్యలకు కాంగ్రెస్ కౌంటర్.. నినాదాలతో హోరెత్తిన అంబేద్కర్ సర్కిల్
- శక్తి స్కీమ్ జీవో 97 రద్దు కోరుతూ రోడ్డెక్కిన పాలిటెక్నిక్ విద్యార్థులు
- కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్.. భారీగా మోహరించిన పోలీసులు

2లో

## పటాన్‌చెరు లో హై ఓల్టేజ్.. ఒకే రోజు.. ఒకే వేదిక వైపు..

బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

ఉదయం 10 గంటలకు అంబేద్కర్ విగ్రహం వద్ద రాజకీయ వేడి

బీఆర్ఎస్ ర్యాలీకి గూడెం మహిపాల్‌రెడ్డి నేతృత్వం..

కాంగ్రెస్ నిరసనకు కాటా శ్రీనివాస్‌గౌడ్ పిలుపు

రెండు పార్టీలకు వేర్వేరు అంశాలు.. టార్గెట్ మాత్రం రాజకీయ ప్రత్యర్థులే

అంబేద్కర్ విగ్రహం వద్ద ఎవరి బలమెంతో?

నిరసనలతో పటాన్‌చెరులో హీట్ పెంచనున్న రెండు పార్టీలు

ఒకే సమయం.. ఒకే ప్రాంతం.. పటాన్‌చెరులో పొలిటికల్ ఫైట్!



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 07: పటాన్‌చె నియోజకవర్గంలో మంగళవారం రాజకీయ వేడి నెలకొననుంది. ఒకే రో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వేర్వేరు అంశాలపై నిరసన కార్యక్రమాలక

# పటాన్‌చెరులో రచ్చ.. రచ్చ!





**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 08:** పటాన్‌చెరు పట్టణ కేంద్రంలోని 65వ జాతీయ రహదారి మంగళవారం ఆందోళనలతో అట్టుడికింది. ఒకవైపు బీఆర్ఎస్ మహిళా శ్రేణుల భారీ ర్యాలీ.. మరోవైపు కాంగ్రెస్ శ్రేణుల కౌంటర్ నిరసన.. ఇంతలో పాలిటెక్నిక్ విద్యార్థుల మెరుపు ధర్నాతో అంబేద్కర్ సర్కిల్ హైటెన్షన్ జోన్‌గా మారింది. మూడు వేర్వేరు ఆందోళనలు ఒకే ప్రాంతంలో జరగడంతో జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల వ్యవహారశైలిని నిరసిస్తూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. మైత్రి మైదానం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ సాగింది. మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నిరసనకు ప్రతిగా కాంగ్రెస్ శ్రేణులు కూడా రంగంలోకి దిగాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో ఇరుపార్టీల మధ్య కొద్దిసేపు నినాదాల పోరు సాగింది. ఇదే సమయంలో శక్తి స్కీమ్ జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. పాలిటెక్నిక్ విద్యార్థులు అనూహ్యంగా జాతీయ రహదారిపై మెరుపు ధర్నాకు దిగారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆందోళన విరమించేది లేదంటూ విద్యార్థులు భీష్మించారు. విద్యార్థులను సముదాయించేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తమపై కొంతమంది పోలీసులు దురుసుగా ప్రవర్తించారని విద్యార్థులు ఆరోపించారు. మూడు వర్గాల ఆందోళనలతో 65వ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు భారీగా మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. ఒకే రోజు మూడు ఆందోళనలతో పటాన్‌చెరులో రాజకీయ, సామాజిక వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కాగ పటాన్ చెరు లో ఇలాంటి వాతావరణం ఉంటదని క్రైమ్ మిర్రర్ ముందే ఉహించింది. మంగళవారం ఒక వార్తను కూడ ప్రచురించింది. కాని పోలీసులు లైట్ తీసుకోవడం వల్ల ఈ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసులు గనక విద్యార్థులను రోడ్డు పైకి రానివ్వకపోయి ఉంటే ఈ నిరసన కార్యక్రమాలు సాఫిగ సాగి ఉండేవని కొంత మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో రోడ్డున పోయే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యాయి.

## ప్రజాస్వామ్యం ఖూనీ గొంతు నొక్కితే ఊరుకోం

గ్రేటర్ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల తీవ్ర ఆగ్రహం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అవుతోందని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఛైర్మన్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వెళ్తున్న ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశపూర్వకంగా అసెంబ్లీ గేటు బయటే పోలీసులతో అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించిందని, కొందరు మహిళా ఎమ్మెల్యేల పట్ల అమర్యాదగా ప్రవర్తించడాన్ని నేతలు తీవ్రంగా ఖండించారు. 'మహిళా సభ్యుల చీరలు లాగడం, జుట్టు పట్టి గుంజడం, గౌరవ సభ్యుల పట్ల వ్యవహరించే విధానం ఇదేనా.. అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల నుంచి దారి మళ్లించేందుకే కాంగ్రెస్ సరార్ ఇటువంటి అణచివేత చర్యలకు పాల్పడుతోందని నేతలు ఆరోపించారు. శానససభ ప్రాంగణంలోకి ప్రజాప్రతినిధులను వెళ్లకుండా అడ్డుకోవడం వారి హకులను కాలరాయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించే ధైర్యం లేకనే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్ట్ చేయించింది. రాష్ట్రంలో రైతులు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. ప్రతిపక్షంగా ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలనుకున్న ప్రతిపక్షం గొంతు నొకాలని చూస్తున్నారు. ప్రభుత్వ వైఖరి పట్ల నిరసన తెలిపే ఉద్దేశంతో నల్ల టీ షర్టులు వేసుకోవద్దని పోలీసులు అభ్యంతరం చెప్పడం సరికాదు.

# ఖాజాగూడలో ప్రభుత్వ భూమికి నకిలీ పత్రాల ముసుగు..?

భూమిపై హక్కులు ఉన్నాయని నిరూపించేందుకు కోర్టు ఉత్తర్వులు ఆధారంగా చూపించారా..? అలా చూపించిన పత్రాల్లోని వివరాలు సంబంధిత కోర్టు రికార్డులతో సరిపోతున్నాయా..? అసలు కేసు నంబర్ ఏమిటి..?, ఏ కోర్టులో కేసు జరిగింది..?

**ఎప్పుడు ఉత్తర్వులు వెలువడ్డాయి..?**

ఆ ఉత్తర్వుల్లో సర్వే నంబర్ 27/1 ప్రస్తావన ఉందా..?
పత్రాల్లో ఉన్న సంతకాలు, ముద్రలు, తేదీలు అసలైనవేనా..?
ఒకవేళ కోర్టు పేరుతో సమర్పించిన పత్రాలు అసలైనవి కాకపోతే.. అది సాధారణ భూ వివాదం కాకుండా తీవ్రమైన పత్రాల మోసం అంశంగా మారే అవకాశం ఉంది.

**సేల్ డీడ్‌కు ఆధారం ఏమిటి..?**

ప్రభుత్వ భూమికి సంబంధించి ప్రైవేట్ వ్యక్తుల పేర్లపై సేల్ డీడ్లు ఎలా నమోదయ్యాయి అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న.
రిజిస్ట్రేషన్ సమయంలో సంబంధిత అధికారులు మదర్ డాక్యుమెంట్, లింక్ డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులు, భూమి స్వభావం పరిశీలించారా..? ఒకవేళ పరిశీలించి ఉంటే.. ప్రభుత్వ భూమిగా ఉన్న సర్వే నంబర్‌పై ప్రైవేట్ హక్కు ఎలా ఏర్పడింది? పరిశీలించకపోతే.. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో బాధ్యత ఎవరిది..?
LRS.. Sale Deed.. Agreement.. కోర్టు ఆర్డర్.. అసలు లింకేంటి?
ఒకే భూమికి సంబంధించి నా=నా ప్రక్రియ, సేల్ డీడ్లు, అగ్రిమెంట్లు, కోర్టు ఉత్తర్వులు అంటూ వరుసగా పత్రాలు తెరపైకి రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ పత్రాలన్నింటినీ ఒకదానితో ఒకటి సరిపోల్చి చూస్తే అసలు యాజమాన్య హక్కు ఎక్కడి నుంచి వచ్చిందో తేలే అవకాశం ఉంది.

**ప్రభుత్వ భూమి అయితే ప్రైవేట్ హక్కు ఎలా వచ్చింది..?**

ప్రైవేట్ భూమి అయితే రెవెన్యూ రికార్డుల్లో దాని ఆధారం ఏమిటి..?
కోర్టు ఆర్డర్ ఉంటే దాని అసలు కాపీ ఎక్కడ ఉంది..?
సేల్ డీడ్‌కు మదర్ డాక్యుమెంట్ ఏది..?
LRS దరఖాస్తులో ఏ పత్రాలు సమర్పించారు..?
పత్రాలు నిజమైతే.. బయటపెట్టడానికి భయమెందుకు?
ఈ వ్యవహారంలో సంబంధిత శాఖలు ఒకసారి రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూ శాఖ, +ఎవీజ, నా=నా రికార్డులు సమన్వయం చేసి పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కోర్టు ఉత్తర్వుల అసలు రికార్డులను సంబంధిత కోర్టు నుంచి ధృవీకరించాలి.

**సేల్ డీడ్లను సబ్-రిజిస్ట్రార్ రికార్డులతో సరిపోల్చాలి.**

రెవెన్యూ రికార్డుల్లో సర్వే నంబర్ 27/1 భూమి స్వభావాన్ని నిర్ధారించాలి. అప్పుడు మాత్రమే ఏ పత్రం అసలు..? ఏది అనుమానాస్పదం..? ఎవరు ఏ ఆధారంతో హక్కులు పొందారు..? అన్నది తేలుతుంది.

**ప్రభుత్వ భూమికి రక్షణ ఎవరిది..?**

ఒకవైపు ప్రభుత్వ భూమి అని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయన్న వాదన.. మరోవైపు అదే భూమిపై ప్రైవేట్ హక్కులు, సేల్ డీడ్లు, అగ్రిమెంట్లు, నిర్మాణ అనుమతుల ప్రక్రియ కనిపిస్తుంటే.. అధికార యంత్రాంగం దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.



నకిలీ పత్రాలే ఆధారమైతే వాటిని సృష్టించింది ఎవరు..?
వాటిని ఉపయోగించింది ఎవరు..?
వాటి ఆధారంగా ప్రయోజనం పొందింది ఎవరు..?

**అవి నిజమైన పత్రాలైతే వాటికి మూలాధారాలు ఏమిటి..?**

ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.
ఇది కేవలం భూ వివాదమా..? లేక పత్రాల మాయాజాలమా..?
ఖాజాగూడ సర్వే నంబర్ 27/1 వ్యవహారంలో వెలుగులోకి వస్తున్న పత్రాలపై సమగ్ర విచారణ జరిపి.. కోర్టు ఆర్డర్ల ప్రామాణికత, సేల్ డీడ్ల చెల్లుబాటు, అగ్రిమెంట్ల ఆధారం, నా=నా ప్రక్రియ, నిర్మాణ అనుమతులు అన్నింటినీ ఒకే గొడుగు కింద పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వ భూమికి ప్రైవేట్ పత్రాల కవచం ఎలా ఏర్పడింది..?**

ఆ పత్రాలకు అధికారిక ముద్ర ఎవరు వేశారు..?
అసలు పత్రాల వెనుక ఉన్న అసలు కథ ఎప్పుడు బయటపడుతుంది..?
ఖాజాగూడ 27/1లో ఇంకా ఎన్ని పత్రాలు వెలుగులోకి రానున్నాయి..?




## మృతుని కుటుంబానికి జూపల్లి భాస్కర్‌రావు ఆర్థిక భరోసా

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(చారకొండ):** మండలంలోని గోకారం గ్రామపంచాయతీ పరిధికి చెందిన గోరటి వెంకయ్య ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని బీఆర్ఎస్ నేత, సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు మంగళవారం పరామర్శించారు. మృతుని కుటుంబానికి తనవంతు బాధ్యతగా రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజుగుల పరశురాములు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొండల్, రషీద్, గజ్జె శ్రీను, వెంకటయ్య, శ్రీను, రవి, అల్లాజీ, మహేష్, రమేష్, కరుణాకర్, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, సాదిక్ అలీ, మల్లయ్య, సిరాజ్, ప్రశాంత్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయకుంటే ప్రజాగ్రహం తప్పదు

**కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల ధ్వజం.. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (వెల్దండ):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తోందని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం స్థానిక నాయకులతో కలిసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజితారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు. హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తూ ప్రజల హక్కులు, సంక్షేమాన్ని కాపాడాలని ఆమె కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్, సీనియర్ నాయకులు జంగిలి నిరంజన్, సింగిల్ విండో డైరెక్టర్ నాగుల నాయక్, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్‌పై దుష్ప్రచారం : సన్నిత కౌంటర్

- దుష్ప్రచారం కాదు, మానవత్వం కావాలి
- అబద్ధపు ప్రచారాలకు ఆత్మవిశ్వాసమే సమాధానం
- మమ్మల్ని మేమే నిరూపించుకుంటాం.. సన్నిత స్పష్టం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** బాధితుల ఆవేదన ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై ఇటీవల వెలువడుతున్న కొన్ని వార్తలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. అయితే ఒక ఘటనలో కొందరిపై వచ్చిన ఆరోపణలను ఆధారంగా చేసుకుని మొత్తం ట్రాన్స్‌జెండర్ సమాజాన్ని అసాంఘిక శక్తులుగా చిత్రీకరించడం సరైనదేనా? అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. ఏదైనా వ్యక్తి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందే. అయితే ఆ ఆరోపణలకు సంబంధించి ఫిర్యాదు, కేసు నమోదు, దర్యాప్తు, వాస్తవాలు వెలుగులోకి రాకముందే ఒక వర్గాన్ని మొత్తంగా నిందించడం వల్ల అమాయకులపై కూడా సామాజిక ముద్ర పడే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఈ అంశంపై ఓ ట్రాన్స్‌జెండర్ యువతి తన ఆవేదనను వ్యక్తం చేస్తూ, "మా గురించి వచ్చే ప్రతి వార్త నిజం కాదు.. మా మాట కూడా వినాలి" అంటూ ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.



**ప్రభుత్వమే ప్రత్యేక సంక్షేమ చర్యలు..**

తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు, నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక పునరావాసం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఆర్థిక పునరావాస పథకంలో అర్హులైన వారికి స్వయం ఉపాధి యూనిట్ల కోసం సబ్సిడీ సౌకర్యం కూడా ఉంది.

**మా మీద ముద్ర వేయొద్దు : సన్నిత**

మాలో ఎవరో ఒకరు తప్పు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోండి, కానీ ఆ తప్పును చూపిస్తూ మా అందరినీ తప్పుగా చూడొద్దు. మేమూ మనుషులమే... మాకూ గౌరవంగా, ప్రశాంతంగా జీవించే హక్కు ఉంది. మా గురించి వార్త రాసే ముందు మా మాట కూడా ఒక్కసారి వినండి." --- సన్నిత పటేల్

# మంత్రి ఆదేశాలతో మహాదేవపూర్ అభివృద్ధి..!!

- ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని పట్టించుకోం
- ప్రజల కోసం అభివృద్ధి ఆగదు: సర్పంచ్ హసీనా
- ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి : సర్పంచ్ హసీనా

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయని సర్పంచ్ హసీనా తెలిపారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలు, సూచనలకు అనుగుణంగా గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని ఆమె పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి దశలవారీగా చర్యలు చేపడుతున్నామని హసీనా తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.

**మంత్రి సూచనలతో అభివృద్ధికి మరింత ఊపు**

మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచిస్తున్నారని హసీనా తెలిపారు. ఆయన ఆదేశాలు, అధికారుల సహకారంతో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు గ్రామంలో మిగిలిన సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు.

**దుష్ప్రచారాలకు అభివృద్ధే సమాధానం**

గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కొందరు ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు, దుష్ప్రచారాలను పట్టించుకునేది లేదని సర్పంచ్ హసీనా స్పష్టం చేశారు. ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నాలు చేసినా, ప్రజలకు వాస్తవాలు కళ్లముందే కనిపిస్తున్నాయని అన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులు ఆగవు. దుష్ప్రచారాలకు మాటలతో కాకుండా అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతాం, అని హసీనా పేర్కొన్నారు.



**ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి**

గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని సర్పంచ్ హసీనా అన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలు, వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుంచి అందే నిధులు, అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు.

**అభివృద్ధి ఆగదు.. కొనసాగుతుంది**

రాజకీయ విమర్శలు, దుష్ప్రచారాలు అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డంకి కాబోవని సర్పంచ్ హసీనా స్పష్టం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు సూచనలు, అధికారుల సహకారం, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తాం. ఎలాంటి దుష్ప్రచారాలు వచ్చినా అభివృద్ధి ఆగదు. ప్రజల సంక్షేమం, గ్రామ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం అని సర్పంచ్ హసీనా స్పష్టం చేశారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన సౌత్ కోరియన్

**వెంకటాపూర్ (రామప్ప), క్రైమ్ మిర్రర్, సెప్టెంబర్ 08:** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను మంగళవారం దక్షిణ కోరియా దేశానికి చెందిన జోంగ్ సీ పార్క్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. . ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యూటిఫుల్ టెంపుల్ రామప్ప అని అన్నారు. అనంతరం రామప్ప చెరువు సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, శ్రీకాంత్, బద్రు, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.




# మునుగోడులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా

**అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ**







**మునుగోడు( క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక, నిరంకుశ విధానాలకు నిరసనగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. చట్టసభలకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రాథమిక హక్కులను కాలరాయడమే కాకుండా, కాంగ్రెస్ నాయకులు మరియు పోలీసులు మహిళా ఎమ్మెల్యేలపై చేసిన భౌతిక దాడులను నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గంలోని మహిళా ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ప్రజాస్వామ్య రక్షణకై పలు న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు.

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ**

"కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కుట్రలు చేస్తోంది. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో నిలదీసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా అవమానించడమే. ముఖ్యంగా ప్రజాప్రతినిధులుగా ఉన్న మహిళా ఎమ్మెల్యేలపై దాడులకు తెగబడటం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే తమ వైఖరిని మార్చుకోవాలి, లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ చరిత్రలో మహిళా ప్రజాప్రతినిధులపై ఈ స్థాయిలో దాడులు జరగడం ముందెన్నడూ లేదు. కాంగ్రెస్ పాలనలో మహిళా ప్రజాప్రతినిధులకే భద్రత లేకపోతే,సామాన్య మహిళల పరిస్థితి ఏమిటి? చట్టసభల్లో హక్కులకై పోరాడుతున్న మహిళా ఎమ్మెల్యేలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే బీఆర్ఎస్ మహిళా విభాగం చూస్తూ ఊరుకోదు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి మరియు బాధిత ఎమ్మెల్యేలకు ప్రభుత్వం బేషరతుగా క్షమాపణ చెప్పాలి. అసెంబ్లీకి వెళ్తున్న ఎమ్మెల్యేలను అడ్డుకున్న అధికారులపై, కాంగ్రెస్ నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం అధ్వర్యంలో జరిగిన ధర్నాలో వివిధ మండలాల ,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా : కాంగ్రెస్ యువత


**యువత భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి : ఓడేటి లక్ష్మారెడ్డి**

**ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు**

**సూరారం అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం : ఓడేటి లక్ష్మారెడ్డి**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ యువత ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలు, సూచనల మేరకు గ్రామశాఖ అధ్యక్షులు ఓడేటి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువత గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు పారిశుధ్యం, రహదారులు, తాగునీరు తదితర సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అందులో భాగంగానే సూరారం గ్రామంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన సహకారం అందించేందుకు కాంగ్రెస్ యువత అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామంలోని యువతను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ, సూరారం గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నట్లు గ్రామశాఖ అధ్యక్షులు ఓడేటి లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు, స్థానిక నాయకత్వం చొరవతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో సూరారం గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ యువత పేర్కొంది.



# జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన -సుక్క గిరిబాబు



**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సుక్క గిరిబాబు ప్రస్తుతం గురుకుల పాఠశాలలో పీ.టి టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్7 న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి టీ-10 క్రికెట్ ఎంపిక పోటీల్లో తన అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. టీ-10 క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో2026 అక్టోబర్ 1 నుండి4 వరకు పంజాబ్ రాష్ట్రంలోని బటాలాలో జరగనున్న3వ సీనియర్ నేషనల్ టీ-10 క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆయన పాల్గొననున్నారు. ఆయన గురుకుల పాఠశాలలో పీటీ టీచర్‌గా విధులు నిర్వహిస్తూనే, క్రీడల్లో విశేష ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయం. ఈ సందర్భంగా గిరిబాబు కి పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, గ్రామ పెద్దలు, స్నేహితులు శుభాకాంక్షలు తెలుపుతూ, నేషనల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి, రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు."

# టిఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్ట్

**6 గ్యారెంటీలో ప్రభుత్వం విఫలం**

**మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు చేయడంలో విఫలమైనందున టిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన టిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన రాజాపేట పోలీస్ ఉదయం 6 గంటల నుండి ముందస్తు అరెస్టులు చేసి రాజపేట పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. అక్రమ అరెస్టులను నిరసిస్తూ పోలీస్ స్టేషన్లో నిరసన వ్యక్తం చేసిన టిఆర్ఎస్ నాయకులు. పాలన చేతకాక ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశ్నించే వారిని గొంతు నొక్కడంతోపాటు అక్రమ అరెస్టులను ఆదేశించడాన్ని తీవ్రంగా ఖండించిన మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ . ఈ కార్యక్రమంలో రాజాపేట టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ జలసాధన సమితి అధ్యక్షులు ఎర్ర గోకుల జశ్వంత్ మాది సర్పంచులు బొంగోని ఉప్పలయ్య చెరుకు కనకయ్య పట్టణ అధ్యక్షులు బిడిద వీరేశం ములుగు సోము లింగం సలావుద్దీన్ గంధమల్ల సురేష్ గజ్జల రాజు మార్కశివ గొర్రెంకల సాయి తదితరులు పాల్గొన్నారు.



# గుండె జబ్బులకు ముందస్తు పరీక్షలే రక్ష

**606 మందికి లయన్స్ క్లబ్ ఉచిత వైద్య సేవలు..**

**డా. దామోదర్‌రెడ్డి 79వ జన్మదినం సందర్భంగా ప్రత్యేక శిబిరం**

**156 మందికి 2డీ ఎకో.. 450 మందికి రక్త పరీక్షలు**




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** సమాజ సేవలో నిరంతరం ముందుండే డా. దామోదర్‌రెడ్డి 79వ జన్మదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ ఆధ్వర్యంలో, మెడికవర్ హాస్పిటల్స్ సహకారంతో కల్వకుర్తిలోని డా. దామోదర్‌రెడ్డి ప్రశాంత్ క్లినిక్‌లో ఉచిత కార్డియాక్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించడంతో పాటు ప్రజల్లో గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. క్యాంప్ చైర్మన్ లయన్ పసుల వెంకట్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించగా, క్యాంప్ కో-చైర్మన్ లయన్ సంపత్‌కుమార్ కార్యక్రమ నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 606 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 156 మందికి 2డీ ఎకో పరీక్షలు, 450 మందికి రక్త పరీక్షలు, బీపీతో పాటు గుండెకు సంబంధించిన ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైద్యులు ఆరోగ్య పరిస్థితిపై తగిన సూచనలు, సలహాలు అందించారు. గుండె సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని వైద్యులు సూచించారు. ముఖ్యంగా బీపీ, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలు ఉన్నవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. శిబిరంలో డా. లోకనాథ్, డా. సందీప్‌తో పాటు మెడికవర్ హాస్పిటల్స్ వైద్య బృందం పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ అధ్యక్షుడు లయన్ అంగలి బాలకృష్ణ, కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి లయన్ గంప శ్రీనివాస్‌తో పాటు లయన్ సభ్యులు లక్ష్మారెడ్డి, ఓంకారం, బావండ్ల వెంకటేష్, బండెల రామచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పాండురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జూలూరి లింగయ్య, కె. రామ్‌రెడ్డి, వెంకటస్వామి, సుధీర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, మదన్‌గౌడ్, శివరామ్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం, డా. లోకనాథ్, డా. సందీప్‌తో పాటు వైద్య బృందానికి లయన్స్ క్లబ్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తాతా మధుసూదన్ క్షమాపణ చెప్పాలి



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకోని క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మండల అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాతా మధుసూదన్ ను ఎమ్మెల్సీ పదవి నుంచి వెంటనే తొలగించాలని అనుచిత వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అధికారం కోల్పోయిన బాధను జీర్ణించుకోలేక,రాష్ట్రంలో ఏదో ఒక రకంగా అలజడి సృష్టించాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ నాయకత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.ఇటీవల ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ సమావేశం నిర్వహించి ఇచ్చిన దిశానిర్దేశం ఇదేనా అని బీఆర్ఎస్ నాయకత్వాన్ని ప్రశ్నించారు.సభాధ్యక్షుడి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత సిగ్గుమాలిన చర్య అని అన్నారు.మహిళా ఎమ్మెల్యేలు,మంత్రులు,మహిళా పోలీసుల సమక్షంలో అర్ధనగ్న ప్రదర్శన చేయడం దేనికి సంకేతమో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులు,ప్రజాస్వామ్య విలువల ఆధారంగా ఏర్పడిన శాసనసభకు స్పీకర్‌గా ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని అన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించలేని బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవడంతో పాటు,బాధ్యులపై తగిన చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతుల్లో తన నిరసనను కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యానందం కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది



**సత్యానందం కుటుంబానికి ఆర్థిక సహకారం అందజేసిన జిల్లా బృందం**

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఖదీర్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన విజన్ ఆంధ్ర విలేకరి మంద సత్యానందం కుటుంబానికి టీ డబ్ల్యూ జేఎఫ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు దువ్వ సాగర్, జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు అన్నారు. టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేకరించిన నగదును గోవిందాపురం ఎల్ గ్రామంలో సత్యానందం భార్య సుమంత్ కు మంగళవారం వారు అందజేశారు. సత్యానందం చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంద రోడ్డు ప్రమాదంలో అతి పెద్ద వయసులోనే మృతి చెందటం బాధాకరం అన్నారు. సత్యానందం ముగ్గురు పిల్లలకు చదువులో అవసరమైన పూర్తి సహకారం యూనియన్ తరపున అందిస్తామన్నారు. ఇల్లు లేని సత్యానందం భార్యకు ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇల్లు కోసం అవసరమైతే జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. మండల అధికారులు ఇందిరమ్మ మంజూరు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సత్యానందం వృత్తిలో ఎంతో చురుకుగా ఉండేవాడు అన్నారు. భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించవలసిన సత్యానందం రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం మమ్మలను కలవరపాటుకు గురిచేసింది అన్నారు. యూనియన్ తరపున కుటుంబానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మండల నాయకులు జక్కుల రామారావు మాగి ముఖేష్, తెల్లబోయిన సుమన్, సర్పంచ్ మంద కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై అవమానకర వ్యాఖ్యలు.. తీవ్ర ఆగ్రహం!

**తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలి: కాశపోగు జాన్**




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 08:** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ తీవ్రంగా ఖండించారు. తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన కీలక పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌పై బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు, శాసన వ్యవస్థ గౌరవానికి భంగం కలిగించేలా ఉందని జాన్ పేర్కొన్నారు. రాజకీయ విమర్శలకు అవకాశం ఉన్నప్పటికీ వ్యక్తిగత విమర్శలకు హద్దులు ఉండాలని అన్నారు. స్పీకర్ పదవి పార్టీలు, రాజకీయాలకు అతీతమైన గౌరవప్రదమైన రాజ్యాంగ పదవి అని, దాని ప్రతిష్ఠను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు. తాతా మధు వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా ప్రజాప్రతినిధులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కాశపోగు జాన్ డిమాండ్ చేశారు.



# చింతకాని మండల ఫోటోగ్రాఫర్ల నూతన కమిటీ అధ్యక్షుని గా కొలిచలం నాగేశ్వరరావు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ఫోటోగ్రాఫర్లకు ఐడీ కార్డుల ప్రాధాన్యత, కుటుంబ భరోసా, వృత్తిలో ఎదురవుతున్న సమస్యలు, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరంపై సమావేశంలో చర్చించారు. అనంతరం చింతకాని మండల ఫోటో గ్రాఫర్ల నూతన కమిటీ అధ్యక్షులుగా కొలిచలం నాగేశ్వరరావు (నాగులవంచ), సెక్రటరీ తుడం ప్రసాద్(ప్రొద్దుటూరు), కోశాధికారి బందెల వీరబాబు (కోదుమూరు) లు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా తెలంగాణ స్టేట్ అధ్యక్షులు ఎస్కే. హుస్సేన్ ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తానని చింతకాని మండల నూతన కమిటీగా అధ్యక్షులు కొలిచలం నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన చింతకాని మండల మాజీ కార్యదర్శి, కోశాధికారి, ఫోటోగ్రాఫర్ మిత్రులు, నేలకొండపల్లి మండలం, ఖమ్మం టౌన్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ మిత్రులకు నూతన కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ అధ్యక్షులు ఎస్కే. హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, జిల్లా కోశాధికారి తిరుపతిరావు, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు వేములూరు నాగరాజు, తెలంగాణ స్టేట్ ఎల్.ఈ.డి అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు, జిల్లా సహకార దర్శి కిషోర్, అనిల్ గౌడ్, ఖమ్మం టౌన్ గౌరవ అధ్యక్షులు శేషగిరి, సంజీరావు, బోనకల్ అధ్యక్షులు ప్రసాద్, సెక్రటరీ చైతన్య, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారావు, వైరా అధ్యక్షులు కృష్ణ, ముదిగొండ అధ్యక్షులు సామల కోటేశ్వరరావు, సెక్రటరీ అశోక్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు వీరన్న, సెక్రటరీ రవి, కోశాధికారి గౌస్, రూరల్ గౌరవ అధ్యక్షులు సంగమయ్య తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రపతి నిలయంలో లార్డ్స్ పాఠశాలల విద్యార్థులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ మండలంలోని లార్డ్స్ పాఠశాలల విద్యార్థులు సికింద్రాబాద్ బొల్లారంలో గల రాష్ట్రపతి నిలయంలో సందడి చేశారు. రాష్ట్రపతి నిలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "భారతీయ కళా మహోత్సవ్" కార్యక్రమంలో పాల్గొన్న లార్డ్స్ విద్యార్థులు సందడి చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా లార్డ్స్ విద్యార్థులు ప్రదర్శించిన అవగాహన కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా లార్డ్స్ విద్యార్థుల బృందగానం, దస్తూరి, కథా రచన పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రపతి నిలయంలో స్వచ్ఛభారత్ పట్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొని అలరించిన విద్యార్థులను లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, బెర్లు శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, విద్యార్థులను అభినందించారు.

# బస్వాపురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**సెప్టెంబర్ 16 న కలెక్టర్ వరకు పాదయాత్ర,**

**16,17,18 తేదీలలో నిరసన దీక్షలను జయప్రదం చేయండి**

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** భువనగిరి మండలం పరిధిలోని బస్వాపురం ప్రాజెక్టు (నృసింహసాగర్ రిజర్వాయర్) నిర్మాణంలో భూములు కోల్పోయిన పేద రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి ఈనెల16వ తేదీన బస్వాపురం గ్రామం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహిస్తున్న " పాదయాత్ర " ను 16, 17, 18 తేదీలలో కలెక్టరేట్ కార్యాలయం ముందు " నిరసన దీక్షలను " జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశం నరాల చంద్రయ్య అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టులో గ్రామానికి చెందిన 96 మంది పేద రైతులు సర్వే నెం. 229 లోని 110 ఎకరాల 24 గుంటల ప్రభుత్వ భూమిని నమ్ముకుని చాలా సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల వీరంతా తమ జీవనాధారమైన భూములను కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. భూములు కోల్పోయిన పేద రైతులకు నష్టపరిహారం చెల్లించాలని చాలా కాలం నుండి నిర్వాసితులు ఆందోళన చేస్తున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారులు, ప్రభుత్వం చూపిస్తున్న ఈ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ నిర్వహిస్తున్న పాదయాత్రలో, నిరసన దీక్షల్లో అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. అనంతరం 15 మందితో భూ నిర్వాసితుల కమిటిని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్లు గా ఉడుత విష్ణు, మచ్చ వెంకట్ నర్సయ్య, కొ- కన్వీనర్లుగా మద్యపురం బాల్ నర్సింహ, నరాల చంద్రయ్య, మచ్చ భాస్కర్, ముసునూరు చంద్రశేఖర్, మోత్కుపల్లి యాదగిరి, కావడి మహేష్, తూముకుంట బాలరాజు, మర్రి వెంకటేష్, ఉడుత క్రాంతి, నరాల మల్లేష్, ముదిగొండ జమ్ములు, ఉడుత కొండల్, తుమ్మల నర్సింహ లను ఏక గ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్ తోపాటు నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

# 85వ స్నాతకోత్సవం-2026

**డాక్టరేట్ పట్టా పొందిన సిహెచ్. విఠల్‌కు గోపి రజక అభినందనలు**

**తెలుగు సాహిత్యంలో రుద్రమదేవిపై 423 పేజీల పరిశోధనకుగాను డాక్టరేట్**

**రైతు కుటుంబం నుంచి డాక్టరేట్ వరకు.. సిహెచ్. విఠల్ విజయ ప్రస్థానం**




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్:-** ఉస్మానియా యూనివర్సిటీ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామానికి చెందిన చాకలి గంగమ్మ--శివన్న దంపతుల పెద్ద కుమారుడు సిహెచ్. విఠల్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. 'తెలుగు సాహిత్యంలో రుద్రమదేవి' అనే అంశంపై 423 పేజీలతో సమగ్ర పరిశోధనా సిద్ధాంత గ్రంథాన్ని (థీసిస్) రూపొందించి ఆయన ఈ ఘనతను సాధించారు. రైతు కుటుంబానికి చెందిన గంగమ్మ--శివన్న దంపతులు తమ పిల్లలను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించారు. కుటుంబంలో ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉండగా, అందరికీ ఉన్నత విద్యను అందించేందుకు వారు చేసిన కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విఠల్ పరిశోధనకు డాక్టర్ హరినాథ్ శర్మ గైడ్‌గా వ్యవహరించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉద్యోగుల విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్న సిహెచ్ విఠల్ కి డాక్టర్ హరినాథ్ శర్మ మార్గదర్శకత్వం, సహకారంతో విఠల్ తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ నెల 8వ తేదీ మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన డాక్టరేట్ పట్టా ప్రదానోత్సవ కార్యక్రమంలో సిహెచ్. విఠల్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. దీంతో ఆయన కుటుంబ సభ్యుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్. విఠల్ మాట్లాడుతూ.. 'తెలుగు సాహిత్యంలో రుద్రమదేవి'పై తాను చేసిన పరిశోధన భవిష్యత్‌లో పరిశోధకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ గ్రంథం పరిశోధనా రంగంలో ఒక దిక్సూచిగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. రుద్రమదేవికి సంబంధించిన అనేక అంశాలను పరిశోధనలో పొందుపరిచినట్లు తెలిపారు. డాక్టర్ సిహెచ్. విఠల్‌ను సర్పంచ్ బేగరి కిరణ్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. బస్వరాజు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర నాయకులు విఠల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టరేట్ పట్టా ప్రదానోత్సవ కార్యక్రమంలో విఠల్ గురువులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని ఆయనను అభినందించారు.

# ఎమ్మెల్సీ తాతా మధు అరెస్టు అప్రజాస్వామికం

**బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ రసూల్**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఎమ్మెల్సీ తాతా మధు అరెస్టు అక్రమమని ఖమ్మం జిల్లా మైనార్టీ నేత రసూల్ తీవ్రంగా ఖండించారు. నిన్న ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలోకి వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడమే కాకుండా మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా దురుసుగా అసభ్యంగా ప్రవర్తించి భౌతిక దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఎమ్మెల్సీ తాతా మధు పై కూడా భౌతిక దాడి చేసి అసభ్య పదజాలంతో దూషించడంతో ఆయన మాట్లాడిన మాటలను వక్రీకరించి స్పీకర్ కు ఆపాదించడం జరిగినది. అయితే ఆ వ్యాఖ్యలు స్పీకర్‌ను ఉద్దేశించి చేసినవి కాదని అలా భావించి ఉంటే వాటిని వెనక్కి తీసుకుంటున్నానని స్పష్టంగా చెప్పినప్పటికీ నిన్న ఉదయం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని ఆయన నివాసంలోకి వెళ్లి బెడ్‌రూమ్ వరకు చొరబడి అరెస్ట్ చేయడాన్ని మైనార్టీ నేత రసూల్ తీవ్రంగా ఖండిస్తున్నాని అన్నారు. ప్రజా ప్రతినిధుల పట్ల ఇలాంటి దురుసు వైఖరిని విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ తాత మధు కి వెంటనే బెయిల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఓపెన్ చెస్ట్ సర్జరీ లేకుండానే అయోర్టా సమస్యకు చికిత్స.

**గజ్జల్లో చిన్న కోతతో స్టెంట్- గ్రాఫ్ట్ అమరిక.**

**వివరాలు వెల్లడించిన కార్డియాలజిస్ట్ డాక్టర్ రాకేష్ రెడ్డి.**



**కోదాడ సెప్టెంబర్ 08 ( క్రైమ్ మిర్రర్ ):** ఛాతీ భాగంలోని అయోర్టా (మహాధమని) సంక్లిష్ట సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ఓపెన్-చెస్ట్ సర్జరీ అవసరం లేకుండానే సోమాజిగూడ యశోద హాస్పిటల్స్‌లో 'థొరాసిక్ ఎండోవాస్కులర్ అయోర్టిక్ రిపేర్ ద్వారా అధునాతన చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి అసోసియేట్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాకేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాధారణంగా ఓపెన్ అయోర్టిక్ సర్జరీలో ఎక్కువ ప్రమాదం ఉన్న బాధితులకు ఈ మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్స ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. గజ్జల్లోని రక్తనాళం ద్వారా క్యాథెటర్‌ను ప్రవేశపెట్టి, ప్రత్యేకమైన స్టెంట్ గ్రాఫ్ట్‌ను దెబ్బతిన్న అయోర్టా వద్దకు చేర్చి లోపల నుంచి సీల్ చేస్తారని తెలిపారు. థొరాసిక్ అయోర్టిక్ అన్యూరిజం, డిసెక్షన్, అల్సర్ వంటి తీవ్ర సమస్యలకు పూర్తి ఆరోగ్య పరీక్షలు, సిటీ యాంజియోగ్రఫీ వివరాలు ఆధారంగా ఈ చికిత్సను నిర్ణయిస్తామన్నారు. నిపుణులైన కార్డియాలజిస్టులు, సర్జన్లు, అనస్థీషియా బృందం సమన్వయంతో నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ ఉమేష్ అసిస్టెంట్ మేనేజర్ రామ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పీడీఐ టెక్నాలజీస్ సీటీఓ రఘు బొంగుల పర్యటన....

**ఏఐ వ్యూహం వెల్లడి....**




**క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ నాలుగు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా రిటైల్, పెట్రోలియం రంగాలకు టెక్నాలజీ పరిష్కారాలు అందిస్తున్న పీడీఐ టెక్నాలజీస్‌కి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ రఘు బొంగుల సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు మాదాపూర్, జూబ్లీ ఎన్‌క్లేవ్‌లోని ఎస్‌వీజీ బిల్డింగ్ లో ఉన్న హైదరాబాద్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భారత ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, ఏఐ ఆధారిత పరివర్తన వ్యూహాన్ని వెల్లడించారు. ఉత్పాదకత పెంపు, వేగవంతమైన అభివృద్ధి, ఉత్పత్తుల నాణ్యత, కస్టమర్ కేంద్రిత సేవలపై దృష్టి పెట్టాలని, ఏఐ, నూతన సాంకేతికతలను ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో సమగ్రంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు కార్యాలయాల్లో కలిపి దాదాపు 600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, భారత్ పీడీఐకి ముఖ్యమైన ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగిందని వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంజినీరింగ్, హైదరాబాద్ సెంటర్ హెడ్ రవి మొచర్ల తెలిపారు. భారత బృందాలను మరింత విస్తరించి, గ్లోబల్ ఉత్పత్తుల్లో భాగస్వామ్యం పెంచుతామని ఆయన పేర్కొన్నారు.

# పుసుకుపల్లి ఇసుక క్వారీపై పెరుగుతున్న అనుమానాలు..!

**అదనపు వసూళ్ల ఆరోపణలు.. అసలు పర్యవేక్షణ ఎవరిది?**

**లోడింగ్ నుంచి రవాణా వరకు నిబంధనలు అమలవుతున్నాయా?**

**క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నిజానిజాలు తేల్చాలని డిమాండ్**





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** పుసుకుపల్లి ఇసుక క్వారీ వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారుతోంది. క్వారీలో ఇసుక లోడింగ్, వాహనాల రవాణా తదితర అంశాలకు సంబంధించి అదనపు వసూళ్లు జరుగుతున్నాయంటూ వినిపిస్తున్న ఆరోపణలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఇసుక క్వారీ నిర్వహణలో నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలు ఎంతవరకు అమలవుతున్నాయన్న ప్రశ్నలు సైతం తెరపైకి వస్తున్నాయి.

**లోడింగ్ నుంచి రవాణా వరకు..**

ఇసుక క్వారీలో వాహనాల ప్రవేశం, ఇసుక లోడింగ్, రవాణా, బిల్లులు, అనుమతులు తదితర అంశాలపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. అయితే పుసుకుపల్లి క్వారీలో క్షేత్రస్థాయిలో ఈ పర్యవేక్షణ ఏ మేరకు కొనసాగుతోందన్నది ప్రశ్నార్థకంగా మారిందనే చర్చ స్థానికంగా సాగుతోంది. వాహనదారులు, ఇసుక కొనుగోలుదారుల నుంచి నిర్ణీత రుసుములకు అదనంగా ఏమైనా వసూలు చేస్తున్నారా? చేస్తే దానికి ఎవరి అనుమతి ఉంది? అనే ప్రశ్నలకు స్పష్టత రావాల్సి ఉంది.

**అదనపు వసూళ్ల ఆరోపణలపై విచారణ అవసరం**

ఇసుక రవాణా చేసే వాహనదారుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు నిజమైతే.. వాటిపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు వాస్తవమా? లేక అపోహలా? అన్నది అధికారికంగా తేల్చాల్సి ఉంది. క్వారీకి సంబంధించిన రోజువారీ లోడింగ్ వివరాలు, వాహనాల రాకపోకలు, అనుమతులు, చలానాలు, రవాణా వివరాలు తదితర రికార్డులను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**అధికారుల నిఘా ఎక్కడ..?**

ఇసుక క్వారీలపై సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. క్వారీలో నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా జరుగుతున్నా.. అదనపు వసూళ్లకు పాల్పడుతున్నా.. వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయితే పుసుకుపల్లి ఇసుక క్వారీలో జరుగుతున్న వ్యవహారాలపై క్షేత్రస్థాయిలో అధికారులు ఎంతవరకు దృష్టి సారిస్తున్నారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కేవలం కార్యాలయ స్థాయి రికార్డుల పరిశీలన కాకుండా.. క్వారీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేసి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**సమగ్ర విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి..**

పుసుకుపల్లి ఇసుక క్వారీపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. క్వారీ నిర్వహణ, లోడింగ్ ప్రక్రియ, వాహనాల రవాణా, వసూళ్లు, అనుమతులు తదితర అంశాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరిపితే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని అంటున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వాహనదారులతో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, నిబంధనల ఉల్లంఘనలు ఏమైనా ఉన్నాయా అన్నది తేల్చాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఆరోపణల్లో వాస్తవం లేకుంటే అదే విషయాన్ని స్పష్టంగా వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ఇసుక క్వారీ వ్యవహారంలో పారదర్శకతే ప్రజలకు నమ్మకం కలిగించే మార్గం. అధికారులు స్పందించి పుసుకుపల్లి క్వారీపై సమగ్రంగా దృష్టి సారిస్తారా.. లేదా అన్నది వేచి చూడాల్సిందే.

పీఓకు ఫోన్ చేస్తే స్పందన కరువు..!!

- కాంట్రాక్టర్లతో పీఓల కుమ్మక్కు ఆరోపణలు నిజమేనా?
- క్వారీలో జరుగుతున్న వ్యవహారాలపై పర్యవేక్షణ ఎవరిది?
- అధికారుల మౌనానికి అసలు కారణమేంటి?

నిఘా నిద్రిస్తే ప్రశ్నలు పుడతాయి.. ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందే..!

# అసెంబ్లీ ఘటనపై కల్వకుర్తిలో బీఆర్ఎస్ నిరసన

**అంబేద్కర్‌కు వినతిపత్రం.. సీఎం దిష్టిబొమ్మ దహనం.. ధర్నా**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దౌర్జన్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, అనంతరం ప్రధాన రహదారి కూడలిలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసి ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, యడ్మ సత్యం, విజితా రెడ్డి ముఖ్య నాయకత్వం వహించారు. నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి, విజితా రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత వారం రోజులుగా నిరసనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం కనిపించడం లేదని విమర్శించారు. తమ సమస్యలను పట్టించుకునే వారు లేకపోవడంతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు వినతిపత్రం సమర్పించామని తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దౌర్జన్యానికి పాల్పడటమే కాకుండా మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించడం హేయమైన చర్య అని వారు మండిపడ్డారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఇలాంటి చర్యలకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అసెంబ్లీ ఆవరణలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ ఘటనపై ఆత్మపరిశీలన చేసుకుని సిగ్గుతో తలలు వంచుకోవాలని విమర్శించారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.



# అజీజ్‌నగర్‌లో బీసీల భూములపై వివాదం

## ఎఫ్‌టీఎల్ పేరుతో ప్రహరీ గోడ కూల్చివేతపై బీసీ సంఘాల ఆగ్రహం

**క్రైమ్ మిర్రర్ మొయినాబాద్:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 22, 22/ఆ లో ఉన్న భూముల విషయంలో జరుగుతున్న పరిణామాలపై బీసీ సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ పరిసర ప్రాంతంలోని దామ అరుణ్ కుమార్‌కు సంబంధించిన భూములను బీసీ సంఘాల నాయకులు, మీడియా ప్రతినిధులు పరిశీలించి అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కొంతమంది అధికారులు బీసీల భూములపై ఎఫ్‌టీఎల్ పరిధిని వర్తింపజేస్తున్నారని ఆరోపించారు. భూమి విషయంలో న్యాయపరమైన వివాదం కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ అధికారుల చర్యలు చేపట్టడం సరికాదన్నారు.

దామ అరుణ్ కుమార్ తనకు ఉన్న ప్రత్యేక హక్కులతో సుమారు రెండు ఎకరాల భూమిని విక్రయించారని, ఇరువర్గాల పరస్పర అంగీకారంతో సేల్ డీడ్ చేసుకున్నారని నాయకులు తెలిపారు. సేల్ డీడ్‌లో చెట్లు, పంటలు, సాగు, భూమిలోకి వెళ్లే దారి తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక హక్కులు పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

### ప్రహరీ గోడ కూల్చివేతపై అభ్యంతరం

ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందనే కారణంతో పోలీసు, మున్సిపల్ అధికారుల సమక్షంలో ప్రహరీ గోడను కూల్చివేశారని బీసీ సంఘాల నాయకులు ఆరోపించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో భూమి ఉందని అధికారులు చెబుతున్నట్లయితే అధికారిక ఎఫ్‌టీఎల్ మ్యాప్, సర్వే నివేదిక, నోటీసులు, కూల్చివేతకు సంబంధించిన ఉత్తర్వులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆదేశాలను అధికారులు గౌరవించాలని, న్యాయపరమైన వివాదాలను న్యాయస్థానంలోనే పరిష్కరించుకోవాలని సూచించారు.



రాజకీయ, పోలీస్ ఒత్తిళ్లు, బెదిరింపులు, బౌన్సర్ల ఏర్పాటు వంటి ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

### కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టాలి

అజీజ్‌నగర్ భూముల వ్యవహారంపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అధికార దుర్వినియోగం జరిగితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. త్వరలో రాష్ట్ర డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు రావులకోల్ నరేష్ ప్రజాపతి, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రం గౌడ్, కనకాల శ్యాం కుర్మా, బర్ల మణిమంజరి సగర, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, గొడుగు మహేష్ యాదవ్, పానుగంటి విజయ్ గౌడ్, హనుమంతు ప్రజాపతి, తారకేశ్వరి, సంధ్యారాణి, ఇంద్రం రజక, అనంతుల సాయి గౌడ్ తదితర బీసీ, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అమరవీరుల సాక్షిగా ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి పిలుపు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల సాక్షిగా ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని చెరువుమాదారం గ్రామంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అమరవీరుల చిత్రపటాలకు పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు షేక్ మహిమూద్ అధ్యక్షతన జరిగిన సభలో కె.వి రామిరెడ్డి మాట్లాడుతూ రైతాంగ హక్కుల కోసం, కూలీల వెట్టి చాకిరి నిర్మూలన కోసం నాటి జమీందారులు, జాకీర్దారులు, పటేల్ పట్వారిలకు నిజాం దొరలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగం ఉధృతమైన పోరాటాలు సాగించారన్నారు. రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా అనేక ఫలితాలు సాధించిన నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాల వల్ల రైతులు, కూలీల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ నినో ప్రభావంతో రైతులు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికొచ్చే పరిస్థితి లేకుండా పోయిందని, సాగునీరు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బోర్లు బావుల్లో ఉన్న నీరు రోజురోజుకు అడుగంటి పోతున్నాయని, ఉన్న కొద్దిపాటి నీటిని సాగు చేసిన పంటలకు వాడుకుందామంటే విద్యుత్ సమస్య వల్ల మోటార్లు నడవకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బోర్లు బావుల్లో ఉన్న కొద్దిపాటి నీటిని సకాలంలో వినియోగించుకునేందుకు ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకి పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల ప్రభావంతో సాధారణ ప్రజానీకం తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. చాలీచాలని వేతనాలు, పిల్లల చదువులు కుటుంబ ఖర్చులు ఒక్కసారిగా పెరగడంతో ప్రజా జీవనం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికార, ప్రతిపక్ష పార్టీలు అసెంబ్లీలో ప్రజల సమస్యలు చర్చించకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని, కౌలు రైతులకు, కూలీలకు ఇచ్చిన హామీ ప్రకారం 12 వేల రూపాయల ఆర్థిక సహాయం ఎలాంటి షరతులు లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. భూమి కోసం, వెట్టిచాకిరి నిర్మూలన కోసం సాగిన నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉధృతమైన పోరాటాలు సాగించడమే సాయుధ పోరాట అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుల బ్రహ్మం, షేక్ నవాబు, బి రెడ్డి యాకయ్య, కల్లం రామిరెడ్డి, నాగవల్లి తిరుపయ్య, షేక్ అబ్దుల్ మసీదు, కోటేశ్వరి, కోరంపల్లి ఆదినారాయణ, రెహమాన్, ప్రవీణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పట్టణ ప్రజలకు తపాలా శాఖ శుభవార్త

## రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం.. సెప్టెంబర్ 9 నుంచి ప్రత్యేక మేళా




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణ ప్రజలకు తపాలా శాఖ శుభవార్త అందించింది. ఇప్పటివరకు గ్రామీణ ప్రాంత ప్రజలకు మాత్రమే అందుబాటులో ఉన్న గ్రామీణ తపాలా జీవిత బీమా (ఆర్‌పీఎల్ఐ) పాలసీని ఇకపై పట్టణ ప్రాంత ప్రజలు కూడా పొందే అవకాశం కల్పించినట్లు తపాలా శాఖ అధికారులు తెలిపారు. సెప్టెంబర్ నెల నుంచి ఈ సౌకర్యం పట్టణ ప్రజలకు అందుబాటులోకి వచ్చినట్లు వనపర్తి డివిజన్ సూపరింటెండెంట్ ఎం. సంతోష్ నరహరి, ఏఎస్‌పీ హెచ్‌క్యూ ఎల్. సైదానాయక్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ పాలసీ ద్వారా రూ.10 లక్షల వరకు జీవిత బీమా సౌకర్యం పొందవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలకు పాలసీపై అవగాహన కల్పించడంతో పాటు, ఆసక్తి ఉన్న వారికి అక్కడికక్కడే సేవలు అందించేందుకు సెప్టెంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు కల్వకుర్తి సబ్ పోస్టాఫీసులో ప్రత్యేక బీమా మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాలసీ పొందాలనుకునే వారు ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, నామినీ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా లేదా పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం కల్వకుర్తి సబ్ పోస్టాఫీసు సబ్ పోస్టుమాస్టర్ ఇస్లావత్ మోహన్‌ను సంప్రదించాలని అధికారులు కోరారు. పట్టణ ప్రజలకు కూడా ఆర్‌పీఎల్ఐ పాలసీ అందుబాటులోకి రావడంతో జీవిత బీమా పొందేందుకు ఇది మంచి అవకాశమని తపాలా శాఖ అధికారులు పేర్కొన్నారు.ద

# అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా రమణారెడ్డి ఎన్నిక

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** హైదరాబాద్ లో చంపాపేట్ ఆడిటోరియం లో జరిగిన అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాజ్ దేశ్ పాండే జాతీయ ప్రధాన కార్యదర్శి కొండ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వివిధ రాష్ట్రాలైన కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ నుండి ప్రముఖులైన అనేకమంది గురు స్వాములు హాజరై సుదీర్ఘంగా చర్చించి కమిటీ భవిష్యత్ కార్యాచరణ వివిధ రాష్ట్రాల్లో అభివృద్ధి గురించి తదుపరి జాతీయ రాష్ట్ర నాయకుల సమక్షంలో తదుపరి రాష్ట్రాల జిల్లాల నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సీమ నరేందర్ ప్రధాన కార్యదర్శి తాండ రాంప్రసాద్ గురుస్వామి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పగడాల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నాగ రామాచారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బజ్జూరి రమణారెడ్డి(పాలేరు పీఠం గురుస్వామి)ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరి ఎన్నిక పట్ల ఖమ్మం జిల్లా కు చెందిన అనేకమంది అయ్యప్ప గురు స్వాములు అయ్యప్ప భక్తులు హర్షము వ్యక్తం చేశారు.

